ABN ఆంధ్రజ్యోతి

ధ్వంసం చేశారని పూర్వా — - రాములుగౌడ్, తిరుమలాపూర్ — బెస్ట్ క్లబ్ బ్యానర్‌ను అందజేస్తున్న చెన్న కిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి

# మహిళలు సొంత నిర్ణయాలతో ఎదగాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

మేడ్చల్ టౌన్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మహిళలు తమ సొంత నిర్ణయాలతో ముందుకు సాగిననాడే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. శనివారం మల్లారెడ్డి యునివర్సిటీ, మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వహించిన అంతర్జాతీ మహిళాదినోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు తమ జీవితాలను తీర్చిదిద్దుకునే విషయంలో ప్రతీ దానికి ఇతరుల సలహాలు, సూచనలపై ఆధారపడకుండా సొంత నిర్ణయాలతో ముందుకు దూసుకుపోవాలన్నారు. నేడు ప్రపంచం సాంకేతికంగా, విద్యాపరంగా ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని, ఇందులో మహిళల పాత్ర విడదీయలేదని దన్నారు. మహిళ లేనిదే మానవ మనుగడ లేదని, మగవారితో పోలిస్తే మహిళ దేనిలోనూ తక్కువ కాదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీపడి ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారని తెలిపారు. అనంతరం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ రంగంలో మహిళల ప్రాధాన్యం పెరిగిందన్నారు. స్వయంకృషి, పట్టుదలతో మహిళలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారన్నారు. దేనిలోనూ మహిళలు వెనకడు వేయకుండా ఆత్మస్థైర్యం, మనోబలంతో ముందుకు దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ధైర్యంగా, స్వతంత్రంగా బాహ్య ప్రపంచంలో అగుగుపెట్టిన నాడే వారిలోని నైపుణ్యం బయటపడుతుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ వీఎస్కే.రెడ్డి, వర్సిటీ విశ్వవిద్య పిట్ వీసీ ప్రీతిరెడ్డి, యూనివర్సిటీ చాన్స్‌లర్ కల్పన, కాలేజీ ప్రిన్సిపాల్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

తాండూరు: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ టి.స్వప్న అన్నారు. తాండూరులోని ఆర్టీసీ డిపోలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్వప్న హాజరై మాట్లాడారు. మహిళలు ముందుకు వచ్చినాడే సాధికారత సాధిస్తామన్నారు. మాజీ కౌన్సిలర్లు లావణ్య, అనురాధ, ఉద్యోగిని అరుణ పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ ఆఫీసులో కార్మికులతో మార్వాడీ మహిళలు హోలీ ఆడారు.


తాండూరు ఆర్టీసీ డిపోలో నిరహించిన ముగుల పోటీలో పాలొన్న ఉదోగినులు





సాక్షి

# ఘనంగా మహిళా దినోత్సవం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


అన్నోజిగూడలో..


సీఎంఆర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎస్పై అనిత

మేడ్చల్ జోన్ పరిధిలోని ఘట్కేసర్, పోచారం, జవహర్‌నగర్ తదితర ప్రాంతాల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం జరిగిన ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మహిళల గొప్పదనం గురించి వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లోని మహిళా సిబ్బంది, విద్యార్థులతో పాటు మహిళా పోలీసులను ఉన్నతాధికారులు ఘనంగా ఘనంగా సత్కరించారు. పలుచోట్ల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

– మేడ్చల్ జోన్ బృందం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి


పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఘనాపూర్ మాజీ సర్పంచ్ మమత


మహిళా వైద్యురాలిని సత్కరిస్తున్న మాజీ చైర్‌పర్సన్ పావనీజంగయ్య


వాణిదేవిని సత్కరిస్తున్న దృశ్యం


నర్సింహ్మారెడ్డి కళాశాలలో..


ఎమ్మార్‌సీఈ కళాశాలలో..


జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్


సెయింట్‌పాల్స్ స్కూల్‌లో..


గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నమస్తే తెలంగాణ



మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ సురభివాణిదేవి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల,మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎమ్మెల్సీ సురభివాణీదేవిని ఘనంగా సన్మానించారు.

-మేడ్చల్, మార్చి 8

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, ఆదివారం 9 మార్చి 2025 | HYDERABAD

09/03/2025 | Medchal | Page : 1
Source : https://epaper.ntnews.com/

# మహిళకు వందనం.. వాడవాడలా సంబరం

న్యూస్‌టుడే, బృందం: ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల్లో శనివారం మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పలు ప్రభుత్వ విభాగాలు పలు రకాల కార్యక్రమాలను చేపట్టాయి..



జవహర్‌నగర్‌లో మాజీ మేయర్ కావ్య



మల్లాపూర్‌లో చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్



ఉప్పల్ భగాయత్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కమలానగర్‌లో భాజపా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి



కుషాయిగూడ ఠాణాలో...



నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ సి.గీత



చిలుకానగర్‌లో భారాస నేత రాగిడి లక్ష్మారెడ్డి



మల్లారెడ్డి మహిళా కళాశాలలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు



కాప్రాలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, సింగిరెడ్డి శిరీషారెడ్డి, రజితారెడ్డిలు